ప్రేమలోని నీతి

విన్నకోట సుశీలాదేవి

"మూర్తి గారూ! మీకొక విషయం చెప్పాలనుకుంటున్నాను అంది సంధ్య హఠాత్తుగా!

సంధ్యాదేవి ఒడిలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్యుడిని చూస్తున్న కృష్ణమూర్తి ఆ మాటలకు తల త్రిప్పి ఆమె వేపు చెప్పమన్నట్టుగా చూశాడు

ఈ విషయం చెప్పాలనే మిమ్మల్ని రమ్మన్నాను అందులోనూ రవి ప్రక్కనుండగా చెప్పామని

నవ్వింది సంధ్య అసలు విషయం చెప్పకుండా?

కృష్ణమూర్తికి అర్థం కాలేదు!

ఈరోజు ఆకాశంలోని సంధ్యాకాలం లానే ఎదురుగా వున్న సంధ్య కూడా కొత్తగా కనబడుతోంది!

ఈ మార్పుకి కారణం ఏమిటో! అనుకున్నాడు!

సంధ్య మాటి మాటికీ రవి వేపు చూస్తోంది! బావ గర్వితంగా నవ్వుతోంది!

కృష్ణమూర్తి రవి వేపు చూశాడు! ఆకాశంలోని ఎర్రదనం ఎదురుగా వున్న సముద్రపు నీటిలో పడి అతని ముఖంలోకి వ్యాపించి అంతమవుతున్నాయి పచ్చని అతని ముఖం ఎర్రగా వుంది!

సంధ్యా! అదేమిటో త్వరగా చెప్పు

అన్నాడు కృష్ణమూర్తి!

నేను రవిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను

మెల్లగా చెప్పింది!

కృష్ణమూర్తి బిత్తర పోయాడు!

నిజంగానా

అవును మేము నిర్ణయించుకున్నాం అంది

కృష్ణమూర్తి ముఖం వెలవెలబోయింది

ఎదురుగా సముద్రంలో ఉవ్వెత్తుగా ఎగసే అలల్లా- అతని మనస్సులో ఒక బాధాకెరటం ఉవ్వెత్తున ఎగసి పడింది!

సంధ్య చెప్తున్నది నిజమేనా! ఆమె వేపే పరిశీలనగా చూశాడు!

సంధ్య రవిని చూస్తోంది!

ఆమె కళ్ళల్లో అనురాగపు రాగ ఛాయలు కనబడ్డాయి ఉదయం తనకు ఫోను చేసి సాయంత్రం బీచికి రండి మీతో ఒక విషయం మాట్లాడాలి అంటే ఏదో అనుకున్నాడు కానీ ఈ దారుణమైన వార్త వినిపిస్తుందనుకో లేదు! •

ఎంత మోసం

ఇన్నాళ్ళూ తనని కవ్వించి మాటలతో మైమరపించి ఇవ్వాళ ఇంకోడిని చేసుకుంటుందా!

సంధ్య ఇంత దుర్మార్గురాలను కోలేదు

'సంధ్యా! బాగా ఆలోచించే నిర్ణయం తీసుకున్నావా? పైకి పొంగుతున్న కోపాన్ని అతి కష్టం మీద ఆపుకుంటూ అడిగాడు కృష్ణమూర్తి!

సంధ్య నవ్వింది!

'ఇందులో అంత ఆలోచించడానికేముంది? రవికేం తక్కువ? అందం వయసు బ్యాంకు వుద్యోగం వున్నాయి! ఇంతకంటే ఏం కావాలి! అంది

ఛెళ్ళున కొరడా దెబ్బలా తాకాయి ఆ మాటలు

బాధగా తలత్రిప్పుకున్నాడు!

అవును సంధ్య అన్నట్టు రవికేం తక్కువ! తనకంటె అన్ని విధాలా ఉన్నతుడు!

తను అందగాడు కాడు వయసులో సంధ్యకీ తనకీ పదేళ్ళ అంతరం వుంది! రవిలా తను బ్యాంకు ఆఫీసరు కాడు వ్యాపారస్తుడు అంతే సంధ్య నిర్ణయం మంచిదే హర్షించ తగ్గదే

కానీ తనతో ఎందుకంత చనువుగా తిరిగింది! తననెందుకు ఆటబొమ్మని చేసింది?

సంధ్యనే ప్రశ్నించాలని ఆవేశం కలిగింది! సముద్రం వేపు చూస్తున్న కృష్ణమూర్తి విసురుగా సంధ్య వేపు చూశాడు!

అక్కడ కనబడ్డ దృశ్యం అతని ఆవేశానికి అడ్డకట్టవేసింది! అతని నోటికితాళం వేసింది!

సంధ్య – పల్లీలు కొన్నట్టుంది వాటిని కర్చీఫ్‌లో పోసింది! పొట్టు ఊది రవి చేతికిస్తోంది!

ఆ ఇవ్వడంలో ఆప్యాయత కనబడింది కృష్ణమూర్తికి ఆ దృశ్యం ఇంకెవరికైనా అయితే మనోహరంగా వుండేదే కానీ కృష్ణమూర్తి గుండెల్ని భగ్గున మండించింది!

ఇది వరకు బీచికి వచ్చినప్పుడల్లా సంధ్య తనకి అలా అందించేది

కానీ ఈ నాడు తను పరాయివాడయ్యాడు! మధ్యలో వచ్చిన రవి స్వంతమనిషయ్యాడు

ఆ పాత సంఘటనలు సంధ్య ఎలా మర్చిపోయిందో! ఎంత నటన! ఎంత ద్రోహం

ఛ ఇక ఇక్కడ ఈమె దగ్గర కూర్చోడం కూడా, మరో పాపం

మీరు కూడా తింటారా!

నవ్వుతూ అడిగింది సంధ్య కృష్ణమూర్తిని

ఆ నవ్వులో హేళన కనబడింది!

ఆ మాటలు కృత్రిమంగా తోచాయి

భరించలేక పోయాడు కృష్ణమూర్తి

చటుక్కున లేచాడు

నేను వెడుతున్నా

అదె, అప్పుడేనా సంధ్య ఆదుర్దాగా అంది

అవును అర్జంటు పని వుంది! వేరే మాటకు ఆస్కారం ఇవ్వకుండా చకచకా తన కారు దగ్గరకు నడిచాడు

వెనకాల సన్నగా నవ్వు విన్పించింది

అది సంధ్య నవ్వు

తనను తోలు బొమ్మలా ఆడించానని గర్వంగా నవ్వుకుంటోందేమో!

'రాక్షసి ఇటువంటి స్త్రీ కోసం తపించి నేను ఫూల్‌నయ్యాను అనుకుంటూ విసురుగా తలుపు తీసి కారులో కూర్చున్నాడు

కోపమంతా కారు మీద చూపుతూ వేగంగా నడపసాగాడు!

* * * * *

ఆ రాత్రి కృష్ణమూర్తి భోజనం చెయ్యలేదు! నిద్రపోలేదు

ఎంత వద్దనుకున్నా సంధ్య కళ్ళముందు నిలుస్తూనే వుంది! మనస్సుని బాధిస్తూనే వుంది!

సంధ్య పరిచయ మైనప్పటి నుండీ, ఆమెతో గడిపిన క్షణాలు గుర్తుకు రాసాగాయి!

అసలు సంధ్యతో పరిచయమే చాలా చిత్రంగా జరిగింది!

ఆరు నెలల క్రితం

కృష్ణమూర్తి కారులో తన ఆఫీసుకెడుతున్నాడు!

బయట జోరున వర్షం కురుస్తోంది!

వెచ్చగా కారులో కూర్చుని బయట గొడుగుల క్రింద తడుస్తూ వెళ్ళే మనుషులని చూస్తున్నాడు!

సరిగ్గా అప్పుడే సంధ్య అతని కళ్ళబడింది!

ఒక బస్‌స్టాప్‌లో ఒంటరిగా వర్షంలో తడిచే కమలంలా నిలువునా తడుస్తూ నిలబడివుంది! చుట్టూ చూశాడు కృష్ణమూర్తి మగాళ్ళందరూ ఏ కాస్త పొడిస్థలమున్నా దానిని ఆక్రమించుకుని నిలబడి వున్నారు! వర్షంలో తడుస్తున్న ఆమెని విలాసంగా, వెకిలిగా చూస్తున్నారు!

కృష్ణమూర్తి ఆదృశ్యాన్ని చూడలేక పోయాడు! చటుక్కున ఆమె ముందు కారు ఆపాడు డోర్ తీసి పట్టుకుని రండి తడిసి పోతున్నారు అన్నాడు

ఆమె రెండు నిముషాలు సంకోచించింది! కృష్ణమూర్తి మరోసారి గట్టిగా అడిగేసరికి వెంటనే ఎక్కి కూర్చుంది!

సీటు వెనకాల టవల్ వుంది తల తడుచుకోండి, ఇప్పటికే చిన్న సెలయేరులా వుందది అన్నాడు

సంధ్య తుడుచుకుంది!

మిమ్మల్ని ఒకటి రెండు సార్లు ఇదే బస్సుస్టాపులో చూశాను 'అన్నాడు కృష్ణమూర్తి

"నా ఆఫీసు టైము ఇదే...." అంది నవ్వేస్తూ!

"ఎక్కడ మీరు పని చేసేది...."

"ప్రైవేటు కంపెనీలో స్టెనోని...."

"ఐ. సీ....."

కారుని ఒక హోటల్ ముందు ఆపాడు కృష్ణమూర్తి!

"జస్ట్ ఒన్ మినిట్....."

వెనకడోర్ తీసి ఫ్లాస్కు తీసుకున్నాడు! రెండు కప్పుల వేడి వేడి కాఫీ పోయించుకొచ్చాడు!

రెండు గ్లాసుల్లోకి దాన్ని ఒంపి ఆమె కొకటి ఇచ్చాడు!

"తీసుకోండి.... ఈ చలి తగ్గడానికి మందు...."

సంధ్య త్రాగసాగింది!

బయట వర్షం కొద్దిగా తగ్గింది. చల్లగాలికి తడి ఆరిన సంధ్య వెంట్రుకలు... నుదుటి మీద అందంగా కదలాడుతున్నాయి. తల వొంచుకుని త్రాగుతోంది! పొగల మధ్య అందంగా మెరుస్తున్న ఆమె ముఖం అతని మనసులో క్షణకాలం సంచలనాన్ని రేపింది!

గ్లాసుని వర్షం నీటితో కడిగి... అతని కిచ్చేస్తూ.....

"చాలా థాంక్సండీ" అంది నవ్వుతూ....

"ఈ మాత్రాని కేనా...." అన్నాడు...

"ఇది ... చాలా పెద్ద సహాయం. ఎన్నటికీ మరువలేనిది..."

నవ్వింది....

ఆ నవ్వుని.... ఆ రోజల్లా తలుచుకుంటూనే వున్నాడు!

ఆమెని ఆఫీసు దగ్గర దింపేశాక.... సంధ్య మళ్ళీ కృతజ్ఞతలు చెప్పింది.

"థాంక్స్ వద్దు! మళ్ళీ కనిపించండి... చాలు..." అన్నాడు.

"అలాగే మళ్ళీ నవ్వింది.

ఆ రాత్రి అతనిని నిద్రపోనివ్వ కుండా చేసిందా నవ్వు!

* * * * *

ఆ తర్వాత సంధ్య చాలా సార్లు కన్పించింది!

ఆమెను గురించిన వివరాలన్నీ తెలుసుకున్నాడు. సంధ్యకు తల్లీ దండ్రీ లేరు. మేనమామ దగ్గర పెరిగింది! అతను... డిగ్రీ చదివించి... వుద్యోగం చూపించి చేతులు దులుపు కున్నాడు! సంధ్య ఇప్పుడు ఆఫీసులో వుద్యోగం చేస్తూ.... వర్కింగ్ వుమన్ హాస్టల్లో వుంటోంది!

సంధ్య కథ తెలిశాక ఆమె పై అభిమానం రెట్టింపయింది!

ఒక్క రోజు సంధ్య కనబడక పోతే తోచేదికాదు....! తన స్థితి చూసి ఆశ్చర్యపడే వాడు కృష్ణమూర్తి. ముప్పై అయిదేళ్ళు వచ్చినా పరాయిస్త్రీ వేపు చూడకుండా గడిపాడు...

అతనికి తల్లి తప్ప.... మరే వ్యక్తితోనూ... సన్నిహిత పరిచయం లేదు. తల్లి పెళ్ళి చేసుకోమని ఎన్నోసార్లు పోరింది! ఎందరో అందమైన అమ్మాయిలను చూపింది... అయినా కృష్ణమూర్తి చలించలేదు... బింకంగానే వుండిపోయాడు!

పెళ్ళి మీదకు అతని మనస్సు పోయేది కాదు. తల్లికి ఇక విసుగొచ్చి చెప్పడం మానుకుంది.

ఇప్పుడు ప్రతిక్షణం సంధ్యతో గడపాలని పిస్తోంది! తనలోని మార్పుకు నవ్వుకున్నాడు కృష్ణమూర్తి!

"సంధ్యా. వచ్చే ఆదివారం మా ఇంటికిరా" సంధ్యతో పరిచయమైన నెలరోజుల తర్వాత అడిగాడు.

"ఎందుకు?"

"మా అమ్మకి పరిచయం చేస్తాను..." పైకి అని – మనసులో – 'కాబోయే కోడలుగా' అనుకున్నాడు!

"అలాగే....."

ఆదివారం పదిగంటలకు వచ్చింది. నీలం పట్టుచీర నీలం జాకట్టు – మెడలో ముత్యాలహారం .... నుదుటిపై ఎర్రబొట్టు.

అసలే అందమైన సంధ్య – ఆ రోజు... అద్భుతంగా కనబడింది!

"అమ్మా! ఈ అమ్మాయి నా స్నేహితురాలు.... పేరు సంధ్య...."అంటూ పరిచయం చేశాడు!

తల్లి ఆశ్చర్యంగా చూసింది.

ఆడపిల్ల పేరు చెప్తే ఆమడదూరం పారి పోయే కొడుక్కి ఆడ స్నేహితురాలా.... అనుకుంటూ కొడుకు వేపు గుచ్చి గుచ్చి చూసింది. కృష్ణమూర్తి సంధ్యవేపు ఆరాధనా పూర్వకంగా చూస్తున్నాడు.....

ఆమెకి సర్వం అర్ధమైంది!

ఇన్నాళ్లకి ... తన కొడుకు హృదయాన్ని కదిలించిన కరిగించిన సంధ్యపై అభిమానం కలిగింది!

ఆ రోజు సంధ్య అక్కడే భోజనం చేసింది. సాయంత్రం వరకూ ముగ్గురూ ఆనందంగా గడిపారు.

సంధ్య వెళ్లాక తల్లి అంది....

"చాలా మంచి పిల్లరా! వుద్యోగం చేస్తున్నా గర్వం లేదు. పైగా చక్కటి చుక్క. ఎవరింటి కెడుతుందో గానీ.... ఆ చేసుకున్న వాడు చాలా అదృష్ట వంతుడు" అంది.... కొడుక్కి తన అభిప్రాయాన్ని సూచనగా అందిస్తూ!

కృష్ణమూర్తి తల్లికి సంధ్య నచ్చినందుకు ఆనందించాడు!

"అమ్మా నేనే ఆ అదృష్ట వంతుడిని" అని చెప్పాలన్పించింది!

కానీ సంధ్య మనసు తెలుసుకుంటే గానీ.... నిర్ణయాలకు రాకూడదని ఆగాడు!

సంధ్యతో సినిమాలు. షికార్లు... హోటల్లో డిన్నర్లు... ఆరు నెలలు . ఆరు క్షణాల్లా గడిచాయి.

ఒకరోజు సంధ్య... రవిని తీసుకొచ్చి పరిచయం చేసింది.... 'మా దూరపు బంధు వండీ' అంటూ....

కృష్ణమూర్తికి ఆశ్చర్యం కలిగించింది.... 'సంధ్య తన కెవరూ లేరని చెప్పింది కదా! ఇతడెక్కడ నుండి వూడి పడ్డాడు....' అనుకున్నాడు.

కానీ సంధ్యనేం అడగలేదు.

వారం రోజులూ ముగ్గురూ కలిసి తిరిగారు.

'రవి శెలవు పెట్టి వచ్చాడు... ఇవ్వాళో రేపో

రైతు

పొట్ట చేత పట్టుకొని
ఎటో పోదామంటే
పొలం వుంది!
పొలం పండించి
పొట్ట నింపుకొందామంటే
ప్రక్కనే
తుఫాను పొంచి వుంది!

–అడిగోపుల వెంకటరత్నమ్

ప్రేమలోని నీతి

వెడతాడని' చెప్పింది రెండురోజుల క్రితం....

బహుశా రవి ఈ రోజు వెడతాడేమో! అనుకుంటుండగా... సంధ్య తన నిర్ణయ మంటూ భయంకరమైన వార్తను విన్పించింది!

ఈ మధ్య అమ్మ మళ్లీ పెళ్లి గొడవ మొదలు పెట్టడంతో – సంధ్యని వీలైనంత త్వరలో అడగాలను కుంటున్నాడు.

'సంధ్యతో పెళ్లి విషయం ప్రస్తావించాలి. అది వినగానే సిగ్గుతో ఎర్రబడే ఆమె బుగ్గల్ని చూడాలి..." అని ఆశపడుతున్నాడు!

ప్రతిరోజూ వుదయం లేవగానే ఈ రోజైనా సంధ్యని అడగాలి' అనుకోవడం.... తీరా ఆమె ఎదుట నిలిచాక నోరు పెగలక అడగ లేక పోవడం జరుగుతోంది.

రవి వెళ్లాక.... అడగాలి.... అనుకుంటుండగా ఈ పిడుగు పాటు.... ఆవేదనతో కృష్ణమూర్తి మనస్సు రగులుకు పోతోంది!

తన మనసుకు నచ్చిన స్త్రీని వివాహం చేసుకో లేక పోయానే అనే నిరాశ.... దిగులు.....

సంధ్య తనని మోసం చేసిందనే .... బాధ.... ఆ రాత్రి .. అతని మనస్సుని ముక్కలు చేశాయి... ఆ మానసిక బాధ... శారీరక జబ్బుగా పరిణమించింది....

తీవ్రమైన జ్వరంతో... మూసిన కన్ను తెరవకుండా మంచాన పడ్డాడు కృష్ణమూర్తి!

వారం రోజుల తర్వాత.... జ్వరం తగ్గింది....

"పుట్టినప్పటి నుండీ చిన్న రోగం కూడా ఎరగవు. నీకీ మాయదారి జ్వరం ఎలా వచ్చిందిరా.... " గ్లూకోజు త్రాగిస్తూ తల్లి అంది....

'దీనిక్కారణం ... సంధ్య' అనుకున్నాడు!

గ్లూకోజు త్రాగాక.... కృష్ణమూర్తి పడుకున్నాడు!

తల్లి మంచం మీదే – ప్రక్కన కూర్చుంది.

"ఈ రోజు జ్వరం లేకపోతే రేపు పథ్యం పెట్టమన్నాడు డాక్టర్. ఈ రోజు ఎలా వుంది.... " నుదుటి మీద చెయ్యి వేసింది!

చల్లగా వుంది!

"ఈ వారం రోజులూ ఎంత గాబరా పడ్డానో తెలుసా. సంధ్య ప్రక్కన లేకపోతే నేనేమయ్యే దాన్నో?" అంది.

కృష్ణమూర్తి వులిక్కిపడ్డాడు!

"సంధ్యా!" అన్నాడు!

"అవున్రా! ఈ వారం రోజులూ శెలవు పెట్టింది! పిచ్చి పిల్ల.... నీ స్థితి చూసి ఏడ్చేసిందనుకో! .... " అంది.

సంధ్య పేరెత్తగానే అతని ఒళ్లు భగభగ మండింది.

ఏడ్చిందిట.... ఏమి నటన? అనుకున్నాడు!

"ఈ వారం రోజులూ తిండీ నిద్రా లేకుండా నీకెంతో సేవ చేసిందిరా. ఇంక శెలవు లేదంటే.... నీకు కొద్దిగా తగ్గింది కదాని ఆఫీసుకెళ్లమని నేనే బలవంతాన పంపాను. సంధ్యకి నువ్వంటే చాలా ప్రేమరా! తొందరలో ఆ పెళ్ళి కాస్తా జరిపిస్తే నా బరువు తీరుతుంది....." అంది!

తల్లి మాటలకు నవ్వాలో ఏడవాలో తెలీలేదు! అమ్మ ఇంకా అదే భ్రమలో వుందన్నమాట.... రవి–సంధ్యా పెళ్లి చేసుకో బోతున్నారని తెలిస్తే.... అమ్మ ఏమంటుంది?...సంధ్యని ఎంత అస్సహ్యించుకుంటుందో....

"కాస్సేపు పడుకో బాబూ...."

సంధ్య తనని మోసం చెయ్యడమే కాదు.... అమ్మనీ మోసం చేస్తోంది! సంధ్య చేసే ఈ పాపానికి నిష్కృతి లేదు.... ఈ సారి తన కళ్లబడనీ.... ఆమెని కరువుతీరా తిట్టి మనసులోని భారాన్ని దించుకోవాలి. అనుకుంటూ కళ్లు మూసుకున్నాడు కృష్ణమూర్తి.

* * * * *

మర్నాడు – పథ్యం తిన్నాడు!

పగలు నిద్రపోకూడదని తల్లి చెప్తే.... నవల చదువుకుంటూ వచ్చే నిద్రని ఆపుకుంటూ..... అవస్థ పడుతున్నాడు.

అతనికి తెలీకుండానే కళ్లు మూతలు పడుతున్నాయి.

గుమ్మందగ్గర అడుగుల చప్పుడు విన్పించింది!

"అమ్మ వస్తోందేమో! 'తను నిద్ర పోకూడదు.... అమ్మ వూరుకోదు.... ' అనుకుంటూ కళ్లు విప్పాలని

ఇటీవల పర్లాకిమిడిలో జరిగిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జయంత్యుత్సవంలో 'నీరాజనం' సంచికను ఆవిష్కరిస్తున్న భాస్కరరావు, కార్యనిర్వాహకులు రహంతుల్లా, అధ్యక్షులు శ్రీ దేవలపల్లి పార్థసారధిశర్మ, సంపాదకులు సామవేద రామమూర్తి శర్మ, షణ్ముఖశర్మ, కార్యదర్శి రమణమూర్తి చిత్రంలో ఉన్నారు.

ఇ'వేమన'పద్యాలు

కావి కోక గట్టి కడుయోగి వలె నుండి
వెనుక రాగరాగ విడిచిపెట్టి
తొ డరి తిరుగువాడు దొ ంగ సన్యాసిరా
విశ్వదాభిరామ వినుర వేమ.

ప్రయత్నించాడు కానీ కళ్ళు విడివడలేదు

"అరె మేలుకుంటానని చెప్పి నిద్రపోతున్నారా! దొ ంగా–" వీణ మీటినట్లు సన్నగా మాటలు

ఆ వెనకే గలగలా నవ్వు విన్పించే సరికి చటుక్కున కళ్ళు తెరిచాడు!

ఎదురుగా సంధ్య!

అతని మత్తు పూర్తిగా విడిపోయింది!

ఆమె వేపు క్రోధంగా చూశాడు!

ఏదో అనబో యాడు కోపంగా

ఇంతలో సంధ్య చటుక్కున అతని పక్కలో కూర్చుని – అతని చేతిని పట్టుకుని చెంపకానించింది

ప్రేమ లోని నీతి

కృష్ణమూర్తి చెయ్యి లాక్కోబో యాడు! కానీ ఆమె విడిచిపెట్టలేదు

ఇన్ని రోజులూ ఎంత కంగారు పడ్డానో! తెలుసా! ఇవాళ నాకు కాస్త మనస్తిమితం చిక్కింది! అయినా ఒక్కసారిగా అంత జ్వరం ఎలా వచ్చిందబ్బా అంటూ నవ్వింది

ఆ మాటలు ఆమె చేతలు కృష్ణమూర్తికి కంపరం కలిగిస్తున్నాయి 'ఇన్నాళ్ళూ ఈ మాటలు విని మోస పోయాను... ఇంకానా ఈ మోసం 'అనుకున్నాడు!

సంధ్యా! అయిందా నీ నటన నువ్వు ఇంత బాగా నటిస్తావని తెలీదు! ఇన్నాళ్ళూ నన్ను ప్రేమించినట్లు నటించావు! నీ ప్రేమతో నన్ను పిచ్చివాడిని చేశావు నిన్ను చేసుకోవాలని కొండంత ఆశతో వున్న నన్ను ఆ కొండపైనుండి –– అగాధంలోకి తోసేశావు నీకెవ్వరూ లేరని చెప్పి ఇప్పుడా రవిని తీసుకొచ్చి వాడిని చేసుకో బోతున్నావు . నన్ను సర్వనాశనం చేసి – నా మనస్సుని ముక్కలు చేసి మళ్ళీ – ఇప్పుడెందు కొచ్చావ్! మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి నేనేం వెర్రివాడిని కాను దయచేసి ఇక – వెళ్ళు "

ఆవేశంతో వూగిపోయాడు!

అతని మాటలకు సంధ్య కోపగించుకోలేదు సిగ్గుతో తలొంచుకోలేదు!

కళ్ళు విప్పార్చుకుని ఆశ్చర్యంగా చూస్తోంది.

మధ్య మధ్య ఆనందంగా నవ్వుతోంది! అతని మాటలు విన్నాక – కృష్ణమూర్తి రెండు చేతులు పట్టుకుని హృదయానికి ఆనించుకుంది!

పరవశంగా కళ్ళు మూసుకుంది!

ఆమె చర్య అర్థం కాక తెల్లబో తు

"సంధ్యా" అన్నాడు కృష్ణమూర్తి.

"అమ్మయ్య చెప్పేశారు మీ నోటినుండి ఈ మాటలు వినాలని ఎన్నాళ్ళగానో ఎదురు చూశాను ఎంతగానో తపించాను ఇన్నాళ్ళకి నా కోరిక తీరింది . "

పారవశ్యంతో చెప్తోంది!

"సంధ్యా .'

"నన్ను చెప్పనివ్వండి 'మన మనస్సుల్లో ఒకరిపై ఒకరికి ప్రేమ వుంది! ఆడపిల్లని కాబట్టి సిగ్గుతో నేను బయట పడలేక పోయాను మీరు ప్రేమను వ్యక్తం చేస్తారేమో నని చూశాను కానీ ఇంత సన్నిహితంగా తిరుగుతున్నా ఒక రోజు కూడా నోరు విప్పలేదు చివరికిక లాభం లేదని – రవిని రప్పించాను రవి మా మామయ్య కొడుకు నాకంటె చిన్నవాడు– పైగా అతనికి పెళ్ళయింది కూడా. అతనిని చేసుకుంటానని చెప్పిన రోజయినా మీ మనస్సు బయట పెడ్తారనుకున్నాను. కానీ బయట పడలేదు మీలో మీరు మధనపడి జ్వరం తెచ్చుకున్నారు! పోనీ లెండి జరిగిందంతా మన మంచికే ఇప్పటికైనా మీ మనస్సు తెలియ చేశారు "

కృష్ణమూర్తి తెల్లబో యాడు!

అతనికంతా అయోమయంగా వుంది!

సంధ్య వేపే వెర్రిగా చూస్తున్నాడు!

సంధ్య అతని గుండెలపై తల పెట్టుకుంది!

దేవుడి దగ్గిరా! ప్రేయసి దగ్గిర మొహమాటం పనికిరాదు సార్ మొహమాట పడితే ఇదుగో ... ఇలాటి చిక్కులే వస్తాయి . తెలిసిందా... "

కిలకిలా నవ్వింది

ఆ నవ్వు అతనిపై టానిక్‌లా పనిచేసింది! జ్వరం – నీరసం ఆవేదనలూ– ఆవేశాలూ .. హరించి– అతనిలో మళ్ళీ ప్రేమను నింపింది! □